




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 13, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం

- పొలిటికల్ గవర్నెన్స్‌కు సీఎం శ్రీకారం
- శాసనసభ్యుల పనితీరుపై 360 డిగ్రీల్లో స్కానింగ్
- లోటుపాట్లను వివరిస్తూ.. పనితీరును విశ్లేషిస్తూ లోక్‌సభ నియోజకవర్గాల వారీగా విశ్లేషణ
- ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇన్‌చార్జి మంత్రితో భేటీ
- మచిలీపట్నం ఎంపీ స్థానంతో శ్రీకారం
- పామర్రు, పెనమలూరు, గుడివాడ పనితీరుపై సంతృప్తి
- మచిలీపట్నం, గన్నవరం, పెడనలో మెరుగుపడాలి
- అవనిగడ్డలో ఎవరి దారి వారిదే.. దిద్దుకోవాలన్న సీఎం
- ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి పనితీరుపై పెదవివిరుపు



'కూటమి ఐక్యత పదిలంగా ఉండాలి. మళ్లీ మళ్లీ అధికారంలోకి రావాలి. అప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యం'... అని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చే ఎన్నికలపై ఇప్పుడే దృష్టి సారించారు. ఎమ్మెల్యేల లోటుపాట్లను గుర్తించి, వాటిని వారికి వివరించి... దిద్దుబాటను సూచిస్తున్నారు. అటు అధికారులతోనూ సమన్వయం సాధించేలా చర్యలు చేపట్టారు. 'పొలిటికల్ గవర్నెన్స్'లో భాగంగా పార్లమెంటు నియోజకవర్గాల వారీగా భేటీలకు శ్రీకారం చుట్టారు. ఆ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇన్‌చార్జి మంత్రితో సమావేశాలు ప్రారంభించారు. ఇదేదో ఆషామాషీగా జరిగిన సమీక్ష కాదు. ఎమ్మెల్యేల పనితీరును ఆమూలాగ్రంవిశ్లేషించి వారి లోటుపాట్లను నిర్మొహమాటంగా చెబుతూ... వాటిని సరిదిద్దుకునేలా దీనిని రూపొందించారు. ఒక్కొక్కరి ప్రోగ్రెస్ రిపోర్టులను సిద్ధం చేశారు. గురువారం మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో చంద్రబాబు భేటీ అయ్యారు. "గత ఏడాది నవంబరులో మీరు నియోజకవర్గంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించే కార్యక్రమమే చేపట్టలేదు. ఆ నెలలో మీరు అందుబాటులో ఉంది కేవలం 16 రోజులే. కార్యకర్తలు, నాయకుల మధ్య సమన్వయ లేమి స్పష్టంగా కనిపిస్తోంది. పనితీరు మరింత మెరుగుపరచుకోండి.. లేకుంటే కష్టం" అంటూ ఒక్కొక్కరి పనితీరును వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి ఏ మేరకు తీసుకెళ్తున్నారన్న వివరాలనూ దగ్గర పెట్టుకుని ప్రశ్నించారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరును ఆయన కూలంకషంగా వివరించి.. వారు ఎక్కడ పొరపాట్లు చేస్తున్నారు.. ఎక్కడ వెనుకబడి ఉన్నారో చెప్పారు. ఎమ్మెల్యేల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టులను సీల్డ్ కవర్లలో వారికి అందజేశారు. పార్లమెంటు పరిధిలో ఏ ఎమ్మెల్యే పనితీరు బాగుందో.. కూటమి పార్టీలతో ఎమ్మెల్యేలు ఏ మేరకు సమన్వయంతో వ్యవహరిస్తున్నారో కూడా రిపోర్టుల్లో పేర్కొనడం గమనార్హం. "ఎమ్మెల్యేలందరూ కూటమి ధర్మాన్ని పాటించాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి"

- మిగతా 2వ పేజీలో



## పుర తీర్పు నేడే

- ఉదయం 8 గంటలకే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం
- తేలనున్న 12,993 మంది అభ్యర్థుల భవితవ్యం
- 3 నుంచి 8 రౌండ్లలో ఫలితాలు
- కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తుందా? బీఆర్ఎస్ పట్టునిలుపుకొనేనా? బీజేపీ నిలబడేనా?ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసిన వేలాది మంది అభ్యర్థుల భవితవ్యం మరికొద్ది గంటల్లో తేలిపోనుంది. లోక్‌సభ ఎన్నికల తరువాత రాజకీయ పార్టీల గుర్తులపై జరిగిన ఈ ఎన్నికలను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని తలపడ్డాయి. ఫలితాలు ఎలా ఉంటాయన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 12,993 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఓటర్లు తమ ఓట్లను బ్యాలెట్ పేపర్లలో నిక్షిప్తం చేయగా, బ్యాలెట్ బాక్సులను ఆయా ప్రాంతాల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

- మిగతా 2వ పేజీలో

### మండలిలో మాటల యుద్ధం..

- బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!
- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం

2లో

## శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైళ్లు!



- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మూడు కారిడార్లను ఇక్కడి నుంచే ప్రారంభించండి
- ఎయిర్‌పోర్టు సమీపంలో 500 ఎకరాలు కేటాయిస్తాం
- భూసేకరణ చేపట్టి పనులు మొదలు పెట్టండి
- రక్షణ, పౌర విమానయాన శాఖ మంత్రులతోనూ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన మూడు హైస్పీడ్ రైలు కారిడార్లను అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో 500 ఎకరాల స్థలం కేటాయిస్తామని తెలిపారు. 'హైదరాబాద్‌చెన్నై (778 కి.మీ.) కారిడార్ అమరావతి మీదుగా వెళుతుంది. అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేస్తే, డ్రైపోర్టు నుంచి బందరు పోర్టుకు సరుకు రవాణా వేగవంతం అవుతుంది.

- మిగతా 2వ పేజీలో



### పాక్షికంగా ప్రభావం చూపిన సమ్మె

సమ్మెలో కదంతొక్కిన 30 కోట్ల మంది కార్మికులు

కార్మిక సంఘాల ఐక్య వేదిక ప్రకటన

2లో

### బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

- తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్న కవిత
- బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్
- త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి



2లో



## ఆత్మీయ కలయిక - ఇల్లే వేదిక!..

- మంత్రి లోకేశ్ వినూత్న కార్యక్రమం.. ఎమ్మెల్యేలతో డిన్నర్ భేటీలు
- కుటుంబసమేతంగా ప్రజాప్రతినిధులకు తన నివాసంలో విందు
- మచిలీపట్నం పార్లమెంట్ నేతలతో తొలి సమావేశం
- సమస్యలపై చర్చ, వినతులపై నివేదిక అందజేత
- మహిళలకు మంగళగిరి పట్టుచీరలు బహూకరించిన లోకేశ్

2లో



## శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 :బాలాపూర్ 62వ డివిజన్ పరిధిలోని వెంకటాపూర్--కొత్తపేట్ ఇరు గ్రామాల సరిహద్దుల్లో గల అతి పురాతనమైన శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రా రెడ్డి హాజరయ్యారు.శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ సిల్వేరి సాంబశివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవ సందర్భంగా రాజశ్యామల సహిత మహా చండీ హోమం, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం, అలాగే భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. భక్తులందరికీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జిట్టరాజు, దండు శ్రీనివాస్ ముదిరాజ్, తోట్ల శ్రీనివాస్, పురోహితులు శ్రీ బాల మల్లికార్జున శర్మ భార్గవ్ మాజీ కార్పొరేటర్ జనగా భారతమ్మ కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, జెనిగా శ్రీనివాస్ యాదవ్, ఒంగేటి లక్ష్మారెడ్డి, రామిడి రామిరెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, భీమిడి జంగా రెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్, అత్తపురం శ్రీనివాస్ రెడ్డి, కుంచేటి సాయిరాం, బొర్రా మాధవరెడ్డి, మొర కృష్ణ, మున్నా, హరి గౌడ్, అరవింద్ గౌడ్, లోకసాని కొండల్ రెడ్డి, కడారి అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆవిర్భావ దినోత్సవం: రోడ్డు భద్రతపై మియాపూర్ పోలీసుల అవగాహన.....

మియాపూర్ వార్త మిర్రర్ :

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్‌లు ధరించిన వాహనదారులు, సరైన యూనిఫాం వేసుకున్న ఆటో రిక్షా డ్రైవర్లు, సీటు బెల్టులు ఉపయోగించిన కారు డ్రైవర్లను పోలీసులు అభినందించి ప్రోత్సహించగా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నిర్దేశిత క్రాసింగ్‌లను వినియోగించిన పాదచారులను కూడా గుర్తించి ప్రశంసించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల భాగంగా బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించే పౌరులను ప్రోత్సహించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలీసులు పేర్కొన్నారు. మియాపూర్ ట్రాఫిక్ ఎసిపి, మియాపూర్ ఎల్అండ్ఓ ఎస్‌హెచ్ఓతో పాటు ఇతర పోలీసు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం....



మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐ లాబ్స్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకోగా, దుర్గం చెరువు పక్కన రోడ్డు వద్ద నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిపోయిన స్థితిలో యువకుడి మృతదేహం గుర్తించారు. మృతుని వయస్సు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. పింక్ రంగు టీ-షర్టు, బ్లాక్ జీన్స్ ప్యాంటు, విశాల్ కంపెనీ బ్లూ కలర్ అండర్వేర్ ధరించి ఉన్నట్టు గుర్తించారు. చేతులు--కాళ్ల వేళ్ల చర్మం కుళ్లిపోయి ఉండటం గమనించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మృతుడి గురించి ఏవైనా వివరాలు తెలిసినవారు మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712663109, ఎస్‌హెచ్ఓ శ్రీ డి. కృష్ణ మోహన్ (8712663100) లేదా ఎస్సై సిహెచ్ సంతోష్ కుమార్ (8712554121)లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## సైబరాబాద్ మున్సిపల్ తొలి కమిషనర్ సృజన ను మర్యాద పూర్వకంగా కలిసిన పిఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో పిఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , కృష్ణ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించిన పీ ఏ సీ చైర్మెన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ లో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు ఆమె తెలిపారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## గులాబీ పువ్వులతో సైబరాబాద్ పోలీసుల వినూత్న ప్రచారం





మాదాపూర్ వార్త మిర్రర్ : 24వ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ స్థాపన దినోత్సవం సందర్భంగా మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ కె చంద్రశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిష్పక్షపాతత్వం, ప్రజల విశ్వాసమే పోలీస్ బలమని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ టవర్స్ సమీపంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు పాటించిన వారికి గులాబీ పువ్వులు, చాక్లెట్లు అందజేసి అభినందించగా, హెల్మెట్ లేదా సీటుబెల్ట్ ధరించని వారు “ఐ ఫాలో ట్రాఫిక్ రూల్స్” బ్యానర్‌పై సంతకం చేసి లాలీపాప్, గులాబీ పువ్వులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాములు, రాంబాబు, టీవీ రావు, పీసీలు నర్సింహా, ప్రశాంత్, హెచ్‌జీ శ్రీధర్ పాల్గొన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా సేవలు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్‌వో ఏ శ్రీధర్ కుమార్ తెలిపారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ దివ్య క్షేత్రంలో హీరో రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 12: వార్త మిర్రర్: కేంద్ర ప్రభుత్వం గతవారం హీరో డా. రాజేంద్రప్రసాద్ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి ఆహ్వానం మేరకు గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో అష్టమ మోక్షపురిగా ప్రసిద్ధి చెందుతున్న చాళుక్య రాజుల కాలానికి చెందిన 11వ శతాబ్దపు శ్రీ రాజరాజేశ్వరి సమేత మహిమగల బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో టాలీవుడ్ సీనియర్ నటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, డా. రాజేంద్రప్రసాద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి క్షేత్రపాలకుడు కాలభైరవుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ, ప్రమోద్, వీరేష్ లు హీరోకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో గల గణేష్ మండపం వద్ద ఆలయ కమిటీ సభ్యులు హీరోను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. హీరో మాట్లాడుతూ పురాతన మరకత లింగాన్ని దర్శించుకోవడం ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని, మరల కుటుంబ సభ్యులతో శివాలయానికి వస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వీడియో రావు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, డబ్బింగ్ ఆర్టిస్ట్ రైటర్ కృష్ణవేణి, కమిటీ సభ్యులు గోపాల్, హన్మంతు, గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, ఉప సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఉన్నారు.



## మోకిల తండా గ్రామ సర్పంచ్ శాంతమ్మ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని కలెక్టర్ కు భారతీయ గోర్ బంజారా పోరాట సమితి వినతి పత్రం





శంకర్‌పల్లి: ఫిబ్రవరి 12: వార్త మిర్రర్:

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల తండా గ్రామ సర్పంచ్ శాంతమ్మని ఎటువంటి సముచిత కారణం లేకుండా సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం పట్ల భారతీయ గోర్ బంజారా పోరాట సమితి తీవ్రంగా ఖండించింది. శాంతమ్మ ఇటీవలే ఎన్నికై మూడు నెలలు కూడా పూర్తి కాకముందే పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించే అవకాశాన్ని ఇవ్వకుండా సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజన (ఎస్టీ) మహిళగా ఎన్నికైన ప్రజాప్రతినిధిని ఈ విధంగా వ్యవహరించడం గిరిజన సమాజానికి అవమానకరంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర నిధుల వినియోగంపై సరైన విచారణ లేకుండానే ఈ చర్య తీసుకున్నారని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. అందువల్ల ఈ సస్పెన్షన్‌ను తక్షణం ఉపసంహరించి, ఆమెను మళ్లీ సర్పంచ్ హోదాలో కొనసాగించేలా తగిన ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కలెక్టర్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ అంశంపై సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ తదితరులకు లిఖితపూర్వకంగా వినతి పత్రాలను అందజేస్తామని చెప్పారు. అవసరమైతే సంబంధిత జాతీయ మానవ హక్కుల సంఘం, ఎస్సీ,ఎస్టీ కమిషన్ తదితర అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడానికి మా సమితి సిద్ధంగా ఉంది. కలెక్టర్ ఈ విషయాన్ని సమగ్రంగా పునఃపరిశీలించి, న్యాయపరమైన విచారణ చేసి, సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయవలసిందిగా రాష్ట్ర సమితి తరపున విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ చట్టాలు చేసింది:

**- మోడీ సర్కార్ కర్షకుల సంక్షేమాన్ని తుంగలో తొక్కుతుంది.**

**- పరిశ్రమలకు కూలీలే శ్రీరామరక్షా:**

**- ఐ ఎన్ టి యు సి సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న లక్ష్మారెడ్డి**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 : కార్మికుల సంక్షేమాన్ని తుంగలో తొక్కి... కార్పొరేట్ వ్యవస్థలకు లాభం చేసే 4 కేంద్ర చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. గురువారందేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు నడకుడ శివ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్షకనేత, మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్. ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. కార్మిక, కర్షక, కూలీలు లేనిదే పరిశ్రమలకు మనుగడ లేదని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం... నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన చట్టాలను ప్రధాని నరేంద్రమోడీ రద్దు చేశారని కిచ్చెన్న మండిపడ్డారు.కార్మికులు, రైతుల పొట్టకొట్టే చట్టాలను వెంటనే రద్దు చేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. కొత్త చట్టాలను రద్దు చేసే వరకు బీజేపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.వీబీ జీరామ్ జీని వెంటనే రద్దు చేసి... మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కిచ్చెన్నగారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, ఐ ఎన్ టి యు సి నేతలు సహా వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ లో ద్వాదశ జ్యోతిర్లిరంగాల ప్రారంబోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 12



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోన మహొన్నతమైన శివాలయంలో సదుల సంతోష్ -సువర్ణ దంపతులు ప్రదర్శిత ద్వాదశ జ్యోతిర్లిగాలను నిర్మాణం చేయాగ తహసీల్దార్ మొదటి లింగాన్ని ఆవిష్కకరణం చేసి అభిషేకించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మండల అభివృద్ధి అధికారి , చిరంజీవి, సబ్ ఇన్స్ పేక్టర్ సుదీర్ బాబు, ఆర్ ఐ దాసరి పద్మాయ్య, వారి కుటుంబ సభ్యులు స్నేహితులు మిగత లింగేశ్వరా ప్రరంభించారు. అనంతరం తహసీల్దార్ నాగర్జున మాట్లాడుతు శివాలయం ను భక్తితో ఆర్థిక వనరులు ఇస్తు ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నా శివా సేవకుల సేవలు అభినందనీయం అని వివిధ రాష్టాలలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లిగాలను ఓకే చోటా భక్తులు దర్శనం అయ్యో విధంగా ఏర్పాటు చేసిన సదుల సంతోష్ సువర్ణ దంపతుల కృషి అభినందనీయం అని అన్నారు. అమ్మా కోరిక నేరవేరింది గత మహా శివరాత్రి రోజు శైవ ఆలయాలన్ని దర్శనం చేసుకొని శివాలయంకు రాగ మా అమ్మ సర్గీయ సదుల లక్ష్మీదేవి -మల్కయ్య, శివాలయంలో ప్రశంతంగా ఉంది అని శివాలయంలో ఏదైన చేయాలని నాతొ మాట తిసుంది ఇంతలో ఆమె మరిణించగ ఆమె కోరిను ద్వాదశ జ్యోతిర్లీ లింగాలను భక్తులకు దర్శనం దక్కేల నిర్మాణం చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో సదుల సాహితీ ,సార్ దాసరి విద్యాసాగర్ ,రచన ,ఆశోక్ రాజ్యలక్ష్మి అందే సురేష్ నీలిమా గోల్డ్ గ్రూప్ సభ్యులు శివసేవకులు ఎనగందుల రమేష్ కడకుంట్ల జగదీశ్వర్ దాసరి గంగాధర్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డీజేకేవీ సంపూర్ణ మద్దతు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 12 :

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు డీజేకేవీ (దళిత జన కార్మిక విభాగం) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దేశంలో సుమారు 40 కోట్ల మంది కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కార్మిక సంఘాల జాతీయ నాయకత్వం తరపున రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ రమేష్ మాట్లాడుతూ, బ్రిటిష్ పాలన కాలంలో కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా సాధించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, రక్షణ, యూనియన్ హక్కులను దెబ్బతీసేలా నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న, సూక్ష్మకార్మిక రంగాలకు, వ్యవసాయ కార్మికులకు హాని కలిగించే కొత్త విధాన చట్టం, నిబంధనలను వెనక్కి తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా కష్టపడే సంపాదించుకునే కార్మికుల రక్షణలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుదిస్తూ ఉందని, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రత పథకాలను బలహీనపరుస్తోందని ఆరోపించారు. ఈ లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో మార్పులు, నూతన జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు--2025, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ అనుమతి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అంశాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. కనీస వేతనాల అమలు, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు కార్మిక లోకం పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐఎం, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.

# కన్నెర్ర చేసినా కార్మిక లోకం: సామెల్ కార్తీక్....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భారత దేశం నరేంద్ర మోడీ పాలనలో ఆర్థికంగా పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోనుంది. పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టిన పలు కీలక బిల్లులను చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. అగ్రరాజ్యం అమెరికాతో ట్రేడ్ ఒప్పందాలు చేసుకున్న విధానం పలు అనుమానాలకు తావిస్తుంది. గతం కర్షకుల ఆగ్రహానికి గురైన బీజేపీ ఇప్పుడు కార్మిక లోకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుష్కర కాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని, ఒకప్పుడు ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మాజీ ప్రధాని తెలంగాణ ఠీవి పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసి ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడిందని అన్నారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశం పారిశ్రామిక రంగం అభివృద్ధికి బాటలు వేసి, ఎనిమిది గంట పని కి చట్టబద్ధత కల్పించి కార్మికుల హక్కులను కాపాడింది. నేటి అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ రంగం, వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం కావడం తథ్యమని జోస్యం చెప్పారు. అబ్కి బార్ చార్ సావ్ అన్నవాళ్ళని 200 సవ్ కి పరిమితం చేశామని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న ప్రజా పాలన రానున్న రోజుల్లో దేశంలో ప్రజలందరికీ అందించడానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని అన్నారు. అందుకోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని. బీజేపీ ప్రభుత్వం అనుకరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికులకు అండగా నిలిచి వారి అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నామని సామల్ కార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సీ , సిపిఐ ,సిపిఎం , ఐ ఎన్ టి యూ సీ, లేబర్ సెల్, మరియు కర్షక సంఘాలు పాల్గొని ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

## జగిత్యాల జిల్లా గ్రామీణ ప్రాంతంలో ఆర్థిక సాక్షరత పై ఆర్బీఐ జీఎం అవగాహన"సదస్సు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 12

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా ఈనెల 09 నుండి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో గురు వారం రోజున రాయికల్ మండలం లోని జగన్నాథ్ పూర్ గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులందరికీ గ్రామస్తులు గుస్సాడి వేషధారణ, డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన చిత్రాలతో కూడిన టీ షర్టులు, టోపీలు ధరించి వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్ మాట్లాడుతూ ఈ సంవత్సరపు ప్రధాన అంశం "కేవైసీ (కెవైసి) సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు" అనే విషయంపై కేంద్రీకృతమై ఉందని అన్నారు. ప్రజలలో సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులపై అవగాహన పెంపొందించడం, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను నవీకరించుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, సైబర్ భద్రతపై జాగ్రత్తలు పాటించడం, ఆర్థిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం ఈ వారోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. ప్రతి ఖాతాదారుడు తన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను వెంటనే నవీకరించుకోవాలని ఆమె కోరారు. కేవైసీ నవీకరణ ద్వారా బ్యాంకింగ్ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండటమే కాకుండా, ఖాతాల దుర్వినియోగాన్ని నివారించవచ్చు మరియు లావాదేవీలు మరింత సురక్షితంగా ఉంటాయి. ప్రజలు తమ ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డులు వంటి గోప్యమైన బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని, ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించాలని సూచించారు. ఎవరికైనా పొరపాటున సైబర్ మోసాల వల్ల నష్టం జరిగినట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. అలాగే బ్యాంకు సంబంధిత వ్యవహారాలు, సమస్యల వల్ల ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి రశీదు పొందాలని, నిర్ణీత గడువు లోపు సమాధానం రాకపోయిన, సంతృప్తికర సమాధానం లేకపోయినా ఆర్బీఐ అంబుడ్స్ మన్ ని సంప్రదించాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ హెడ్ అరుణ సవిత మాట్లాడుతూ ఈ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా గ్రామ సభలు, అవగాహన కార్యక్రమాలు, వినియోగదారుల సమావేశాలు, ఆర్థిక విద్యా శిబిరాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించడానికి ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా సురక్షిత డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు అలవాట్లు, బాధ్యతాయుత ఆర్థిక ప్రణాళిక మరియు ప్రభుత్వ ఆర్థిక పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించ బడుతుందని అన్నారు. ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, కేవైసీ వివరాలను నవీకరించుకొని, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులను అనుసరించాలని కోరారు. ఆర్థిక అవగాహన ప్రతి కుటుంబం, సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ఆర్బీఐ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి, మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికీ తమ గ్రామాన్ని ఎంచుకొని తమ గ్రామంలో సదస్సు నిర్వహించి ప్రజలందరికీ అవగాహన కల్పించినందుకు గ్రామ సర్పంచ్, పాలకవర్గం, గ్రామస్తులు అధికారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, టిజీబి ఆర్ ఎం రాజ నరేంద్ర, తహసీల్దార్ నాగార్జున, ఎంపివో సుష్మా, ఏఎస్సై యూబీఐ, ఎస్బీఐ శాఖల మేనేజర్లు శంకర్, నరేష్, పవన్ కుమార్, మాధురి, ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్, రాజేష్, మేఘమాల, సెర్ప్ సిసి లావణ్య, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ మల్లయ్య, కార్యదర్శి మౌనిక, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానామెట్ లో హైడ్రా కూల్చివేతలు...





మాదాపూర్ వార్త మిర్రర్ : హైడ్రా కూల్చివేతలతో మాదాపూర్ లో ఖానామెట్లో సర్వే నెంబర్ 55 లో ఉద్రిక్తత నెలకొంది. ఈ సర్వే నెంబర్ లో 11 ఎకరాల్లోని అర్ధనారీశ్వర స్వామి ఆలయం కొనసాగిస్తున్న షాపులను గురువారం హైడ్రా అధికారులు తొలగించారు. ఈ నేపథ్యంలో తాము అధికార పార్టీలో ఉన్నప్పటికి ఖాళీ చేసేందుకు కాస్త సమయం అడిగినా అధికారులు వినకుండా కోర్టు నుండి స్టేటస్ కో ఉన్నప్పటికి ముందస్తుగా ఎటువంటి నోటీసులను ఇవ్వకుండానే కూల్చివేతలు చేశారని స్థానికులు హైడ్రా తీరును ఖండిస్తు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా వ్యాపార సముదాయాలను నిర్వహించడంతో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థానిక గుడి పూజారులు, ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ తో పాటు స్థానిక వ్యాపారులు అడ్డుకున్నారు. ఖానామెట్ లో ని మొండికుంట ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్ 55లో ఉన్న 11 ఎకరాల ప్రభుత్వ భూమిపై ఆక్రమణలను తొలగించడంతో సుమారు రూ.2200 కోట్ల ప్రభుత్వ ఆస్తిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. ఇందులో పదుల సంఖ్యలో అక్రమంగా వెలిసిన షెడ్లను, షాపులను అధికారులు తొలగించారు. ఇందులో ఐరన్ షెడ్లు, ఎరన్ స్టీల్ దుకాణాలు వంటి వాటిని కూల్చివేశారు. షాపుల ద్వారా నెలకు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని ఆలయాన్ని హద్దుగా చూపించి ఆక్రమణలు చేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 55 గల ప్రభుత్వ భూమిపై జనవరి 31న రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఎన్ఆర్ఎస్సి శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఆక్రమణలను గుర్తించినట్లు తెలిపారు. ఇందులో కబ్జా చేసిన వారికి ముందస్తుగానే సమాచారం అందించి గడువు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ స్థానికులతో హైడ్రాకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. 1961లో 92 కింద పట్టా కొనుగోలు చేశాం 1981లో మా తాత సందయ్య పేరుతో 9జి కింద పట్టా కొనుగోలు చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ మహిపాల్ యాదవ్ అన్నారు. 2010లో నా పేరు పైన ముటేషన్ చేసినప్పటికి ఇప్పుడు హైడ్రా వాళ్ళు వచ్చి ప్రభుత్వ భూమి అంటు వచ్చి ఏండ్ల నుండి బ్రతుకుదెరువు సాగిస్తున్న మాపై పోలీసుల బందోబస్తుతో దౌర్జన్యానికి దిగారు. కొన్ని రోజుల క్రితం తులసీ రాం అనే వ్యక్తి వెనకాల ఉన్న చెరువుకు దారి కావాలని ఫిర్యాదు చేశాడు. దీంతో కోర్టును ఆశ్రయించి స్టేటస్ కో తెచ్చుకోవడం జరిగింది. ఆ నాడే చెరువు విస్తీర్ణం 8 ఎకరాల్లో ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. హైడ్రా అధికారులు ఇప్పుడు ప్రభుత్వ భూమి అంటు మాపై దైర్జన్యానికి పాల్పడి మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేయడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి స్టేటస్ కో కొనసాగుతు వచ్చిందని, 2020లో కాంగ్రెస్ పార్టీ తరుపున కార్పొరేటర్ పోటీ చేశానని, పార్టీ కొరకు ఎంతో కష్ట పడి పనిచేశానని, నేను చేసిన సేవలను పార్టీ గుర్తించకుండా ప్రభుత్వం నాకు ఇస్తున్న బహుమానం ఇదేనా అని ఎద్దేవ చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు పిసిసి ప్రెసిడెంట్ అందరికి ఫోన్ చేశానని, అయిన కాని ఎవరు స్పందించకపోవడం తీవ్ర బాధని మిగిల్చిందని చెప్పారు. ఒక సామాన్య కార్యకర్త పరిస్థితే ఇంత దారుణంగా ఉంటే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించాడు. మేము కబ్జా చేసిన భూమి కాదని, మా తాత 1961లో 9జీ పట్టా కింద కొన్న భూమి అని అన్నారు. దీనికి సంబంధించిన అన్ని పన్నులు కట్టిన రశీదులు, పట్టా కాగితాలు తమ దగ్గర ఉన్నట్లు తెలిపారు. ఇవన్నీ హైడ్రా అధికారులకు చూపించేందుకు వెళ్లే వారు ఏ మాత్రం పట్టించుకోకుండానే డైర్జన్యానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.



## సరస్వతి ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 : ఫార్మాసిటీ రోడ్ సరస్వతి ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్. పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్. దేవరశెట్టి చంద్రశేఖర్. మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇంద్రర- దేవేందర్. ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుయ్యాని సామయ్య. యూత్ అధ్యక్షులు తాళ్ల కార్తీక్. సర్పంచులు. మేఘనాథ్ రెడ్డి. లలితా కుమార్. మాజీ సర్పంచ్. కాకి ఇందిరా - దశరథముదిరాజ్. మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్. సామ ప్రకాష్ రెడ్డి. పొట్టి ఆనంద్. స్పోర్ట్స్ కన్వీనర్ వెంకటేష్. సబితమ్మ సోషల్ మీడియా బొక్క దీక్షిత్ రెడ్డి. కాకి రవీందర్ ముదిరాజ్. గోరింకల రామకృష్ణ. దాసు. పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన గుర్ల తిరుమలేష్....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్ జన్మదిన సందర్భంగా నంది నగర్ లో మాజీ మంత్రి కే టి ఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ కి మీలాంటి యువకులు దే ప్రధాన పాత్ర ఉంటుందని రానున్న రోజుల్లో మంచి మంచి అవకాశాలు మీలాంటి యువకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాలా హరీష్ రావు,మల్లారెడ్డి. సంగారెడ్డి శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, సాగర్, సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్, బాబు మల్లేష్,శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు



# విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సరోజినినాయుడు జన్మదినం పురస్కరించుకొని ఆంగ్ల భాష దినోత్సవాన్ని గురువారం జరుపుకొన్నారు. సరోజినినాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరి రజనీకాంత్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య లు పాల్గొన్నారు.




## ఓయూలో 'చారిత్రక పరిశోధన- -ప్రపంచ ధోరణులు'పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 12:

ఉస్మానియా విశ్వవిద్యాలయం కళలు మరియు సామాజిక శాస్త్రాల కళాశాలలోని చరిత్ర విభాగం ఆధ్వర్యంలో "చారిత్రక పరిశోధన మరియు బోధనా పద్ధతుల్లో ఎదుగుతున్న ప్రపంచ ధోరణులు: ఒక అంతర్జాతీయ దృక్పథం" అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. రూసా 2.0 ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో దేశ-విదేశాల మేధావులు పాల్గొంటున్నారు.

సదస్సును ప్రారంభించిన గౌరవ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ, చరిత్ర రచన జాతీయ పరిమితులను దాటి అంతర్జాతీయ దృక్పథంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం గత కథనాలకు పరిమితం కాకుండా విమర్శనాత్మక విశ్లేషణ, ఆధునిక పరిశోధనా పద్ధతులు, డిజిటల్ వనరులు మరియు కృత్రిమ మేధ సాయంతో పరిశోధన నాణ్యతను పెంచుకోవాలని సూచించారు. ప్రధాన వక్త డా. కరుణ డైట్రిచ్ వీలెంగా సరిహద్దులకతీత చరిత్ర అధ్యయనంపై దృష్టి సారించాలని, విద్యార్థులకు సాంకేతిక మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలు అందించాలని పేర్కొన్నారు. గౌరవ అతిథి నవాబ్ నజాఫ్ అలీ ఖాన్, ఓయూ స్థాపకులు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ దూరదృష్టిని స్మరించుకున్నారు. ఆచార్య ఇ. సుధా రాణి డిజిటల్ యుగంలో చరిత్ర బోధనలో వస్తున్న మార్పులను ప్రస్తావిస్తూ, స్థానిక చరిత్రను అంతర్జాతీయ దృక్పథంతో అనుసంధానించాలని సూచించారు. చరిత్ర విభాగాధిపతి ఆచార్య ఇందిర, విద్యా మండలి అధ్యక్షురాలు ఆచార్య బి. లావణ్యలు సదస్సు లక్ష్యాలను వివరించారు. ఆక్స్‌ఫర్డ్, రువాండా, మాంచెస్టర్, గోటింగెన్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో పాటు దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.